నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 305 | శనివారం,28 మార్చి 2026 | పేజీలు - 8 | వెల : 3/-







# పెట్రో, డీజిల్.. ధరలు తగ్గింపు

4

**ఎక్సైజ్ సుంకం ₹10 మినహాయింపు**

₹13 నుంచి ₹3కు పరిమితం చేసిన కేంద్రం

ప్రస్తుతం లీటర్‌పై 10 రూపాయిలు ఆదా

డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీ పూర్తిగా రద్దు

కేంద్రం ప్రకటనతో పెట్రో కంపెనీలకు భారీ ఊరట

అంతర్జాతీయంగా నెలకొన్న ఇంధన సంక్షోభం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వాహనదారులకు భారీ ఊరట కల్పించింది. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని లీటర్‌కు ₹10 చొప్పున తగ్గిస్తూ ఈరోజు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ తాజా తగ్గింపుతో లీటర్ పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకం కేవలం ₹3కు చేరగా, డీజిల్‌పై సుంకాన్ని పూర్తిగా రద్దు చేసి సున్నాకు తగ్గించింది. అంతర్జాతీయ ఉద్రిక్తతలతో ముడిచమురు ధరలు పెరిగి, దేశీయంగా ఇంధన ధరలపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ నేపథ్యంలోనే వినియోగదారులపై భారం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. ఈ నిర్ణయంతో పెట్రో కంపెనీలకు ఉపశమనం లభించనుంది.

**వాస్తవ తెలంగాణ:**

# నేడు సీఎంలతో మోడీ కీలక సమావేశం

హైదరాబాద్: **వాస్తవ తెలంగాణ:** పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధాని మోడీ శుక్రవారం సాయంత్రం అన్ని రాష్ట్రాల సీఎంలతో వర్చువల్ సమావేశం నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడుల తర్వాత జరుగుతున్న మొదటి సమావేశం ఇదే. యుద్ధ ప్రభావం వల్ల తలెత్తే ఇంధన కొరత, ఆర్థిక సవాళ్లను ఎదుర్కోవడంలో రాష్ట్రాల సన్నద్ధతపై చర్చించనున్నారు. ఎన్నికల కోడ్ కారణంగా కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ భేటీకి హాజరు కాలేకపోవచ్చు.



# ఏప్రిల్ 25న కొత్త పార్టీ ప్రకటన: కవిత



హైదరాబాద్: **వాస్తవ తెలంగాణ:** తాను ఏర్పాటు చేయబోయే కొత్త పార్టీతో రాష్ట్ర రాజకీయాలు మారుస్తానని జాగృతి చీఫ్?కవిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శ్రీ రామ నవమి సందర్భంగా శుక్రవారం (మార్చి 27) కవిత నిజామాబాద్?లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో బలమైన రాజకీయ శక్తి రావాలని.. సర్వోదయ తెలంగాణ సాధన కోసమే కొత్త పార్టీ పెడుతున్నట్లు తెలిపారు. మార్పు కోరుకునే అభ్యుదయ వాదులంతా తమతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలు ఏప్రియల్ 25న కొత్త పార్టీ ప్రకటన రోజు తరలిరావాలని పిలుపునిచ్చారు.



# సీతమ్మ మురిపెం!

## రామయ్యతో పరిణయ మహోత్సవం

5

భద్రాద్రి మిథిలా స్టేడియంలో వైభవంగా నిర్వహణ

పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సీఎం రేవంత్

భక్తరామదాసు చేయించిన నగలు అలంకరించిన పురోహితులు

వేలాదిగా తరలివచ్చి కల్యాణాన్ని తిలకించిన భక్తజనం

₹351 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి



శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. మిథిలా స్టేడియంలోని మండపంలో వేద మంత్రోచ్ఛరణల నడుమ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని వేద పండితులు జరిపారు. సీతారాములను పల్లకిలో ఊరేగింపుగా మండపానికి తీసుకొచ్చారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు స్వామివారి కల్యాణ ఘట్టం మొదలైంది. ఈ సందర్భంగా భక్తరామదాసు చేయించిన పచ్చుల పతకం రామయ్యకు.. చింతాకు పతకం వధువు సీతమ్మకు అలంకరింపజేశారు. 12 గంటలకు భక్తుల జయజయ ధ్వానాల మధ్య అభిజిత్ లగ్నంలో వధూవరుల శిరస్సుపై జీలకర్ర బెల్లం ఉంచారు. ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు. తలంబ్రాల వేడుక నిర్వహించారు. రామయ్యను చూసి సీతమ్మ మురిసిపోయారు. ఈ పెళ్లి తంతును చూసి భక్తులు ఆనందపరవశులయ్యారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం తరపున సీఎం రేవంత్ రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను రాములవారికి సమర్పించారు. **వాస్తవ తెలంగాణ:**

# విజయవాడలో సిపిఐ(యం) 'యుద్ధ వ్యతిరేక' సదస్సు



విజయవాడ :**వాస్తవ తెలంగాణ:** విజయవాడ మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ(యం) ఆధ్వర్యంలో శుక్రవారం 'యుద్ధ వ్యతిరేక' సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పూర్వ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ప్రకాష్ కారత్ విచ్చేశారు. ఎంబివికె ప్రాంగణంలో ఎగ్జిబిషన్‌ను ప్రకాష్ కారత్ ప్రారంభించారు. ' ఇరాన్ పై దాడి -- అమెరికా , ఇజ్రాయిల్ సామ్రాజ్యవాదం దురహంకారం ' అంశంపై రాష్ట్ర సెమినార్ ప్రారంభమైంది. ముందుగా ప్రజా నాట్యమండలివారు గీతాలాపన చేశారు. అనంతరం సదస్సులో వక్తలు ప్రసంగిస్తున్నారు.

# జన్ విశ్వాస్ సవరణ బిల్లును వ్యతిరేకించిన ఎంపీ



వరంగల్ **వాస్తవ తెలంగాణ:** జన్ విశ్వాస్ (సవరణ) బిల్లును లోక్‌సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య వ్యతిరేకించారు. వ్యాపార సౌలభ్యం పేరుతో తీసుకొస్తున్న ఈ బిల్లులో పలు కీలక నిబంధనలను డీక్రిమినలైజ్ చేయడం వల్ల నియంత్రణ వ్యవస్థ బలహీనపడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రత్యామ్నాయ అమలు విధానాలు బలంగా లేకుండా చట్టపరమైన శిక్షలను తగ్గించడం వల్ల ఉల్లంఘనలు పెరిగే అవకాశం ఉందని ఎత్తి చూపారు. ముఖ్యంగా ప్రజా ఆరోగ్యం, పర్యావరణం, కార్మిక హక్కుల వంటి కీలక రంగాలు దెబ్బతినే ప్రమాదం ఉందని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య హెచ్చరించారు. వ్యాపారాలకు అనుకూలత కల్పించడమే కాకుండా ప్రజల హక్కులు, భద్రతను కాపాడే బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉందని ఆమె గుర్తు చేశారు. ఇలాంటి కీలక సవరణలపై విస్తృత చర్చ జరిపి, అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య డిమాండ్ చేశారు.

# కేసీఆర్ గురువు జైశెట్టి రమణయ్య మృతి



హైదరాబాద్ : **వాస్తవ తెలంగాణ:** జగిత్యాల జిల్లాలో కేసీఆర్ గురువు జైశెట్టి రమణయ్య (85) మృతి చెందారు. కేసీఆర్ సిద్ధిపేటలో ఇంటర్ చదివినప్పుడు రమణయ్య హిస్టరీ పాఠాలు చెప్పారు. రమణయ్య మృతి పట్ల కేసీఆర్ సంతాపం తెలిపారు. గురువు రమణయ్యతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని ఆయన కుటుంబసభ్యులకు కేసీఆర్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. రమణయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కేసీఆర్ ప్రార్థించారు. కాగా జగిత్యాలలో మొదట డాక్టరేట్ పొందిన పరిశోధన విద్యార్థిగా రమణయ్య గుర్తింపు పొందారు.

# మెదక్‌లో వైభవంగా సీతారాముల కళ్యాణం

## భక్తుల జయజయధ్వానాల మధ్య ఘన వేడుకలు..
## పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి దంపతులు..




**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**మెదక్ జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తుల జయజయధ్వానాలు, వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ వైభవంగా జరిగింది. ఆలయ పూజారి ఆధ్వర్యంలో వేదపండితులు అభిజిత్ లగ్నంలో సంప్రదాయబద్ధంగా కళ్యాణ తంతును నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించి కళ్యాణంలో పాల్గొన్నారు. ఉదయం 11:00 గంటలకు సీతారాములను పల్లకీలో తీసుకువచ్చి మండపంలో ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో కళ్యాణం నిర్వహించారు.సుమారు రెండు గంటల పాటు సాగిన ఈ తంతును భక్తులు ఆనందభరితంగా తిలకించారు.ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ. మెదక్ జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.శ్రీరాముని ఆశీస్సులు రాష్ట్రంపై ఉండాలని ఆకాంక్షిస్తూ, ఆయన గుణగణాలను అందరూ అలవర్చుకోవాలని సూచించారు. ఈ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ప్రభుత్వం పేద ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ. ఆంజనేయులు, కౌన్సిలర్లు మాయ గంగామణి మల్లేశం,కొట్టాల. లలితమ్మ విశ్వం,పట్టణ పార్టీ కన్వీనర్ గడ్డమీద కృష్ణ గౌడ్,న్యాయవాది జీవన్ రావు, మాజీ కౌన్సిలర్లు ఆర్కే.శ్రీనివాస్ మాయ మల్లేశం,బిఆర్ఎస్ నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాములు లోకానికి ఆదర్శం - బొంతు శ్రీదేవి

## శ్రీరామా నవమి వేడుకల్లో బొంతు శ్రీదేవి యాదవ్




**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం కుషాయిగూడలోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఘనంగా నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో బొంతు శ్రీదేవి యాదవ్ గారు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ పవిత్ర వేడుకలో బొంతు శ్రీదేవి యాదవ్ భక్తులతో కలిసి ఆనందభరిత వాతావరణంలో శ్రీ సీతారాముల దివ్య కళ్యాణాన్ని దర్శించుకున్నారు.అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో మాట్లాడుతూ, శ్రీ సీతారాముల దివ్య ఆశీస్సులు సమస్త భక్తులపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఐశ్వర్యంతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ మహోత్సవంలో స్థానిక భక్తులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని మరింత భక్తిరసమయంగా మార్చారు అని మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు.

# ప్రశాంతవాతావరణంలో ముగిసిన కోర్టు బార్ కౌన్సిల్ ఎన్నికలు



**కూకట్ పల్లి మార్చ్ 27 (వాస్తవ తెలంగాణ )** కూకట్‌పల్లి కోర్టు బార్ కౌన్సిల్ ఎన్నికలు ఉత్సాహభరిత వాతావరణంలో గురువారం ఘనంగా ముగిశాయి. న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో కోర్టు ప్రాంగణం ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రతిబింబించింది. ప్రశాంత వాతావరణంలో జరిగిన ఈ ఎన్నికల్లో నూతన కార్యవర్గం పోటీ ద్వారా ఎన్నికైంది. అధ్యక్షుడిగా గోవర్ధన్ రెడ్డి విజయం సాధించగా, ప్రధాన కార్యదర్శిగా కె. సురేందర్ గౌడ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బి. సత్యనారాయణ, కె. శ్రీదేవి ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శిగా శివ ప్రసాద్ గౌడ్, కోశాధికారిగా కె. గోపాల్ రెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నారు. క్రీడా కార్యదర్శిగా ఎన్. రమేష్, సాంస్కృతిక కార్యదర్శిగా వి. శ్రీలత ఎన్నికయ్యారు. మహిళా ప్రతినిధిగా చి. ప్రత్యూష ఎన్నికయ్యారు.అదనంగా కార్యవర్గ సభ్యులుగా సోను మిత్తల్, ఎస్. ధనలక్ష్మి, శ్రీకాంత్ టి, నవీన్ కుమార్ ఎం, సందీప్ రెడ్డి ఎస్, కల్యాణి జి, వి. అరవింద్ కూకట్‌పల్లి కోర్టు బార్ కౌన్సిల్ ఎన్నికలు ఉత్సాహభరిత వాతావరణంలో గురువారం ఘనంగా ముగిశాయి. న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో కోర్టు ప్రాంగణం ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రతిబింబించింది. ప్రశాంత వాతావరణంలో జరిగిన ఈ ఎన్నికల్లో కొత్త కార్యవర్గం పోటీ ద్వారా ఎన్నికైంది.ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గోవర్ధన్ రెడ్డి విజయం సాధించగా, ప్రధాన కార్యదర్శిగా కె. సురేందర్ గౌడ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బి. సత్యనారాయణ, కె. శ్రీదేవి ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శిగా శివ ప్రసాద్ గౌడ్, కోశాధికారిగా కె. గోపాల్ రెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నారు. క్రీడా కార్యదర్శిగా ఎన్. రమేష్, సాంస్కృతిక కార్యదర్శిగా వి. శ్రీలత ఎన్నికయ్యారు. మహిళా ప్రతినిధిగా చి. ప్రత్యూష ఎన్నికయ్యారు. అదనంగా కార్యవర్గ సభ్యులుగా సోను మిత్తల్, ఎస్. ధనలక్ష్మి, శ్రీకాంత్ టి, నవీన్ కుమార్ ఎం, సందీప్ రెడ్డి ఎస్, కల్యాణి జి, వి. అరవింద్ ఎన్నికయ్యారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం క్రమబద్ధంగా, పారదర్శకంగా సాగినట్లు న్యాయవాదులు తెలిపారు.కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులకు న్యాయవాదులు అభినందనలు తెలియజేస్తూ, వారి పదవీకాలంలో బార్ అభివృద్ధి, న్యాయవాదుల సంక్షేమం, వృత్తి గౌరవం పెంపొందించే దిశగా సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.. ఎన్నికల ప్రక్రియ మొత్తం క్రమబద్ధంగా, పారదర్శకంగా సాగినట్లు న్యాయవాదులు తెలిపారు.కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులకు న్యాయవాదులు అభినందనలు తెలియజేస్తూ, వారి పదవీకాలంలో బార్ అభివృద్ధి, న్యాయవాదుల సంక్షేమం, వృత్తి గౌరవం పెంపొందించే దిశగా సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ గౌడ్



**కూకట్ పల్లి మార్చ్ 27 (వాస్తవ తెలంగాణ )**కూకట్ పల్లి మునిసిపల్ అల్విన్ సర్కిల్ లో శ్రీ రామ నవమి పర్వదిన శుభసందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తో కలిసి డివిజన్ పరిధిలోని అల్విన్ కాలనీ ఫేస్ 1, సాయి నగర్ వెస్ట్, తులసి నగర్ 2, చంద్రమ్మ కాలనీ, ఉజ్జయిని మహంకాళి నగర్, మహాత్మాగాంధీ నగర్, దత్తత్రయ కాలనీ, శివమ్మా కాలనీ, శంషిగూడ ఇంద్రనగర్, ఎన్టీఆర్ నగర్, ఆల్విన్ కాలనీ ఫేస్ 2, ఆశానగర్, మొదలగు కాలనీ లలో కాలనీవాసులు ఏర్పాటుచేసిన శ్రీ సీతారాముల కల్యాణం మహోత్సవాలకు ముఖ్యఅతిధిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జగదభిరాముడు, సకల గుణధాముడైన సీతారామచంద్రమూర్తిని స్మరిస్తూ అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో శ్రీరామనవమి పండగ జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. డివిజన్ ప్రజలందరికీ శ్రీరాముని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తూ అందరికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియచేసారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు, ఆలయ కమిటీ సభ్యులు, శ్రీరాముని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణం లో పాల్గొన్న జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు)** శ్రీ రామనవమి సందర్భంగా రామాలయంలో జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు మెదక్: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ రోజు మెదక్ పట్టణంలో కోదండరామాలయంలో జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాసరావు, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఎస్పీ గారికి అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, వేదమంత్రాల నడుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీరాముడిని దర్శించుకుని జిల్లా ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, జిల్లాలో శాంతి భద్రతలు మెరుగ్గా ఉండాలని ప్రార్థించారు. అలాగే సమాజంలో ఐక్యత, శాంతి వాతావరణం నెలకొనాలని ఆకాంక్షించారు. పూజల అనంతరం అర్చకులు ఎస్పీ కి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీరామనవమి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పగడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ టౌన్ సీఐ మహేష్, పోలీసు సిబ్బంది, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు

# ంటోన్మెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు : బొల్లారం, చిన్న కమేళా లలో పలు చోట్ల హాజరైన ఎమ్మెల్యే శ్రీగణేష్



**వాస్తవతెలంగాణాడైలీ న్యూస్ /** .కంటోన్మెంట్ శ్రీరామనవమి సందర్భంగా శుక్రవారం కంటోన్మెంట్ నియోజకవర్గం వ్యాప్తంగా పలు కాలనీలు, బస్తీలలో రామాలయాలు, ఆంజనేయ స్వామి దేవాలయాలలో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కమనీయంగా నిర్వహించారు . బొల్లారం లోని డౌటన్ బజార్,



కలాసిగూడ,రిసాల బజార్, సదర్ బజార్, వార్డు 7 చిన్న కమేళా, లాల్ బజార్ లలో నిర్వహించిన వేడుకలకు ఆయా దేవాలయాల పాలక మండలు ,, అధికారులు, కాలనీ, బస్తీల పెద్దల ఆహ్వానం మేరకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ హాజరై సీతారాముల కల్యాణాన్ని తిలకించి దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేసి ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ వేడుకలలో ఎమ్మెల్యే శ్రీగణేష్ వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు వేణు గోపాల్ రెడ్డి, నాగినేని సరిత, మురళీ ముదిరాజ్, బాలరాజు, రామ్, భీం రాజు తదితరులు పాల్గొన్నారు

# శ్రీరామ నవమి కల్యాణోత్సవం లో పాల్గొన్నా నాగారం బీజేపీ నాయకులు..




**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ లో శ్రీరామ నవమి సందర్భంగా నాగారం డివిజన్ ఆర్ ఎల్.నగర్,న్యూ హన్మాన్ నగర్,సత్యనారాయణ కాలనీ,సింహ పురి కాలనీ, ఈస్ట్ మరియు వెస్ట్ గాంధీ నగర్,ప్రగతి నగర్,రామ కృష్ణా నగర్,నేతాజీ నగర్,శ్రీరామ్ నగర్ లో మరియు వివిధ కాలనీలల్లో వైభవంగా నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవం లో నాగారం బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో నాగారం డివిజన్ బీజేపీ అద్యక్షులు నాగరాజుయాదవ్ కార్యదర్శులు (పి వి ఆర్)పోతంశెట్టి వెంకటేశ్వర రావు,మామిడి జంగారెడ్డి,ఉపాధ్యక్షులు కర్రా వెంకటేష్ పటేల్, వల్లాల శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు తడిసినా సూర్య శేకర్ రెడ్డి, జూపల్లి నరేష్,షాజీ నాయర్,సురేందర్ రెడ్డి,టెస్లా శ్రీను మరియు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ దేవాలయాల్లో శ్రీరామ నవమి వేడుకల్లో ముఖ్య అతిథిగా పరమేశ్వర్ రెడ్డి..

## పాల్గొన్నా కప్పెరా సాయి కిరణ్ గౌడ్. అనిల్ కుమార్



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ శుక్రవారం శ్రీరామ నవమి సందర్భంగా మల్లాపూర్ డివిజన్ పరిధిలోని వివిధ దేవాలయలో ప్రత్తెక పూజల్లో పాల్గొన్న ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్, సినీయర్ నాయకులు నెమలి అనిల్ కుమార్,దంతురి రాజు, గౌడ్ డివిజన్ జెనరల్ సెక్రెట్రి శ్రీకాంత్ ,రెడ్డి వర్కింగ్ ప్రసిడెంట్ కోయగూర బాలరాజ్, వైస్ ప్రాసిడెంట్ జానీ భాయ్ ,మెరుపుల బాలరాజ్ , ఎస్ వి.కిట్టు ,టిల్లు ముదిరాజ్ కరుణాకర్ జయంత్, వినేష్ ,గణేష్, సాయి, టిల్లు ,మధు యాదవ్, సాయి ,విక్కీ ,అఖిల్, మని మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ ఘనంగా శ్రీరామనవమి వేడుకలు..





**ఘాట్కెసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం రాంపల్లి డబుల్ బెడ్ రూం దేవాలయం కమిటీ దేవాలయం ప్రాంగణంలో శ్రీ రాములవారి కళ్యాణం కార్యక్రమాన్ని విజయవంతంగా, శాంతియుతంగా పెద్దా సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీరాముల కళ్యాణం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొని మాకు సహకరించిన రాంపల్లి 6240 కుటుంబ సభ్యులందరికీ దేవాలయ కమిటీ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు --- పోచారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఘట్‌కేసర్ కాంగ్రెస్ నాయకులు రాజేష్ , చెర్లపల్లి కాంగ్రెస్ పార్టీ బీసీ వెల్ఫేర్ ఆర్ టి సి చైర్మన్ గడ్డం యాదగిరి కి కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సుమారు 1000 నుండి 1200 మంది వరకు హాజరై, కార్యక్రమాన్ని ఘనవిజయంగా మార్చారు.మీ అందరికీ కూడా దేవాలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# తేళ్ళ శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీరామకళ్యాణోత్సవం.. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మల్లారెడ్డి..లిబొంతు రామ్మోహన్







**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని నాగారం ప్రాంతంలో ఉన్న ల్యాండ్మార్క్ కన్వెన్షన్ హాల్లో బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు తేళ్ల శ్రీధర్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం భక్తి, శ్రద్ధల నడుమ వైభవంగా ఘనంగా జరిగింది. ఈ పుణ్యకార్యానికి మేడ్చల్ శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి, ప్రముఖ నాయకులు మాజీ వర్డ్ సబ్యులు చిన్నంరాజు సాయినాథ్ గౌడ్, మాజీ కార్పొరేటర్ అనంత్ రెడ్డి, బి అర్ ఎస్ పార్టీ నాయకులు జగన్మోహన్ రెడ్డి,తేళ్ల మురళి, పైళ్ల మల్లారెడ్డి, గండి అంజయ్య, పెంటయ్య, శ్రీకాంత్ యాదవ్, మల్లేశ్ యాదవ్, నిమ్మల శ్రీనివాస్, సంపత్, విఘ్నేష్ తదితర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# నాగారం పలు కాలనీల్లో శ్రీరామనవమి వేడుకలులో పాల్గొన్నా ముప్పు శ్రీనివాస్ రెడ్డి




**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ లో పలు కాలనీ లలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణోత్సవం లో నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి పాల్గొనీ ఆశీర్వచనాలు తీసుకొన్నారు. ప్రతి కాలనీ లలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరుపుకోవడం సంతోసాధయకమని , భక్తి పారవశ్యం తో కాలనీ లలో భక్తి సంతరించుకొంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో నాగారం డివిజన్ కాంగ్రెస్ మాజీ కార్పొరేటర్లు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



# జవహర్ నాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని మృతి దేహం లభ్యం..





**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం జవహర్ నాగర్ శుక్రవారం (27.03.2026) సుమారు సాయంత్రం 10.00 గంటల సమయంలో చిన్నాపురం కు చెందిన స్థానికులు స్థానిక ఏరియా పెట్రోల్ కార్ కి ఫోన్ చేసి చెన్నాపురం వద్ద గల గ్రేవ్ యార్డ్ లో ఒక మగ మనిషి సుమారు 50 నుంచి 55 సంవత్సరాల గల వ్యక్తి గ్రేవ్ యార్డ్ లోపల పడి ఉన్నాడని ఎటు కదలలేని స్థితిలో ఉన్నాడని అతనికి తెల్ల గడ్డం మాచిపోయి న జుట్టు ,మాసిపోయిన బట్టలు తో ఉన్నాడని వైట్ కలర్ షర్ట్ , బ్లూ కలర్ ప్యాంటు వేసుకుని ఉన్నాడు అని తెలుపగా వెంటనే అక్కడికి ఏరియా పెట్రోల్ కార్ అక్కడికి వెళ్లి 108 అంబులెన్స్ పిలవగా వారు వచ్చి చెక్ చేయగా అట్టి వ్యక్తి చనిపోయినట్లు తెలిపినారు. చుట్టుపక్కల విచారించగా చనిపోయిన వ్యక్తి గత కొంతకాలంగా చెన్నాపురం ప్రాంతంలో భిక్షాటన చేసుకుంటూ రోడ్డు పక్కనే పడుకుంటున్నాడని తెలిపినారు. కావున మృతదేహంను గాంధీ హాస్పిటల్కు పంపించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయబడుతుంది.

# వైభవంగా సీతారాముల కళ్యాణం

## భక్తుల జయజయధ్వానాల మధ్య ఘన వేడుకలు

## పాల్గొన్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు)**భక్తుల జయ జయ ద్వానాలు వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం మెదక్ పట్టణంలోని శ్రీ కోదండ రామాలయశీలో వైభవంగా జరిగింది. వేద పండితులు జగదభిరాముడు పేళ్లి తంతును అభిజిత్ లగ్నం లో సంప్రదాయ బద్దంగా నిర్వహించారు. మెదక్ ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు, స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించి కళ్యాణ మహోత్సవంలో మున్సిపల్ చైర్మన్ రాధిక వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ కౌన్సిలర్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సుమారు రెండు గంటల పాటు ఈ కల్యాణతంతు కొనసాగింది కోదండరామాలయంలో జరిగిన రాములోరి కల్యాణానికి పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు పోటెత్తారు.శ్రీ సీత రాములోరి కళ్యాణాన్ని చూసి భక్తులు పులకించారు.ఆలయంలోని కల్యాణ మండపం భక్తులతో నిండిపోగా ఆవరణలో చలువ పందిళ్లు వేయ డంతో భక్తులు అక్కడే కూర్చుని కళ్యాణాన్ని తిలకించారు. కల్యాణం అనంతరం మహిళలు ఒడిబియ్యం సమర్పించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీరామనవమి సందర్భంగా తెల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో భక్తులకు పానకం పంపిణీ



**కూకట్ పల్లి న్యూస్ మార్చ్ 27 (వాస్తవ తెలంగాణ )** శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ బాగ్ అమీర్ లోని శ్రీ బాలాంజనేయ స్వామి ఆలయ సమీపంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర బీసీ నాయకుల జర్నలిస్ట్ తెల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో వారి తల్లిదండ్రులు కీర్తిశేషులు తెల్ల సుశీల ఆనందరావు జ్ఞాపకార్థం శ్రీరామనవమి సందర్భంగా భక్తులకు పానకం పంచడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యుత్ ఉద్యోగుల సంస్థ రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు జీ బ్రహ్మేంద్ర, రమణ పంతులు చేతుల మీదుగా ప్రారంభించారు, ఈ సందర్భంగా తెల్ల హరికృష్ణ మాట్లాడుతు అధర్మాన్ని నిర్మూలించి ధర్మాన్ని స్థాపించిన శ్రీరాముడి పవిత్ర జన్మదినం మనందరికీ ఆనందోత్సవం ఆదర్శవంతమైన కుమారుడిగా సర్వగుణ సంపన్నుడైన భర్తగా కుటుంబ విలువలకు మార్గదర్శకుడిగా శ్రీరాముడు మనందరికీ యుగయుగాలుగా మనకు ఆదర్శప్రాయుడు ఆ దివ్య దంపతుల ఆశీస్సులు శేర్లింగంపల్లి నియోజకవర్గ వివేకానంద నగర్ డివిజన్ బాగ్ అమీర్ ప్రజలందరిపై ఉండాలని ప్రతి ఇంటా సుఖసంతోషాలు సిరిసంపదలు వెల్లివిరియాలని కోరుకుంటూ ప్రజలందిరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్వత్ సతీష్ కుమార్, బగ్ అమీర్ అధ్యక్షులు అల్లం మహేష్ కుమార్, దండే ప్రభు, అల్లం వెంకట్రావు, కొట్టే వేణు, శివ నాయుడు, కొట్టే మహేష్, శ్రీనివాస్ గుప్తా, గన్న రమేష్, శ్రీనివాస్ నాయుడు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# నాగారంలో సీతారాముల కళ్యాణం.. సీతారామ, లక్ష్మణుల పంచాలోహా విగ్రహాలను బహుకరించినా ఉమా జితేందర్ రెడ్డి..



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ లో అరవింద్ నాగర్ కాలనీ లో శుక్రవారం శ్రీరామ నవమి సందర్భంగా నాగారం డివిజన్ అరవింద్ నాగర్ కాలనీ అద్యక్షులు పూనురు ఉమా జితేందర్ రెడ్డి అద్వర్యం లో కాలోని వాసులు సమక్షం లో సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కల్యాణానికి అరవింద్ నాగర్ కాలనీ అద్యక్షులు పూన్నూరు ఉమా జితేందర్ రెడ్డి సీతారాము, లక్ష్మణుల పంచాలోహ విగ్రహలను కాలనీ కి బహుకరించారు. ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు పాల్గొని భక్తి పారవశ్యం తో ఘనంగా నిర్వహించారు.

# పెట్రో, డీజిల్.. ధరలు తగ్గింపు

## ఎక్సైజ్ సుంకం ₹10 మినహాయింపు

- ₹13 నుంచి ₹3కు పరిమితం చేసిన కేంద్రం
- ప్రస్తుతం లీటర్‌పై 10 రూపాయిలు ఆదా
- డిజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీ పూర్తిగా రద్దు
- కేంద్రం ప్రకటనతో పెట్రో కంపెనీలకు భారీ ఊరట



**వాస్తవ తెలంగాణ:** అంతర్జాతీయంగా నెలకొన్న ఇంధన సంక్షోభం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వాహనదారులకు భారీ ఊరట కల్పించింది. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని లీటర్‌కు ₹10 చొప్పున తగ్గిస్తూ ఈరోజు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ తాజా తగ్గింపుతో లీటర్ పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకం కేవలం రూ.3కు చేరగా, డీజిల్‌పై సుంకాన్ని పూర్తిగా రద్దు చేసి సున్నాకు తగ్గించింది. అమెరికాఇజ్రాయెల్, ఇరాన్ మధ్య నెలకొన్న యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం తలెత్తింది. ఈ యుద్ధం కారణంగా ఇరాన్.. హర్మూజ్ జలసంధిపై దిగ్బంధం విధించడంతో ముడిచమురు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రపంచంలోని మొత్తం ముడి చమురు, గ్యాస్ సరఫరాలో ఐదో వంతు (రోజుకు 20 నుంచి 25 మిలియన్ బ్యారెళ్లు) ఇదే మార్గం గుండా రవాణా అవుతుంది. యుద్ధానికి ముందు ఈ మార్గం ద్వారా రవాణా అయ్యే చమురులో 12 నుంచి 15 శాతం వరకు భారత్ కొనుగోలు చేసేది. ప్రస్తుతం నెలకొన్న అంతర్జాతీయ ఉద్రిక్తతల వల్ల ముడిచమురు ధరలు పెరిగి, దేశీయంగా ఇంధన ధరలపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ నేపథ్యంలోనే పెట్రో కంపెనీలపై భారం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. ఈ నిర్ణయంతో సామాన్యులకు కొంత ఉపశమనం లభించనుంది. ఇదే సమయంలో బారెల్ అయిల్ ధర 90 డాలర్లకు చేరడం, ఇతర దేశాల నుంచి సైతం భారత్ పెట్రో ఉత్పత్తులు కొనుగోళ్లు ప్రారంభించడంతో ఆయిల్ సమస్య ఒక కొలిక్కి వచ్చింది.. ఇప్పటికే మన దేశంలో 60 రోజులకు సరిపడా అయిల్, గ్యాస్ నిల్వలున్నాయి..ఈ నిల్వలను 120 రోజులకు పెంచేదిశగా ప్రభుత్వం అయిల్ కంపెనీలకు అనుమతి ఇచ్చింది.

## అంగరంగ వైభవంగా సీతారాములకళ్యాణం



**వాస్తవ తెలంగాణ:** సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 27. సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలం ధర్మాపురం గ్రామంలో రామాలయం నందు శ్రీరామ నవమి కళ్యాణ మహోత్సవం ప్రజలందరి సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగింది శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని, సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారుగ్రామ ప్రజలందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి, ఈ సీతారాముల కళ్యాణాన్ని కనులారా వీక్షించి, స్వామివారి ఆశీర్వచనాలు అందుకున్నారు గ్రామ సర్పంచి దొంగరి దివ్య లింగస్వామి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దొంగరి లింగస్వామి మరియు నాయకులు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## వెంకటేశ్వర దేవాలయంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం



**వాస్తవ తెలంగాణ:** జగిత్యాల ప్రతినిధి, మార్చి 27 : శ్రీరామ నవమి సందర్భంగా శుక్రవారం కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నరసింహ చారి వేద మంత్రోశ్చరణలతో స్వామి వారి కళ్యాణం జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కళ్యాణ మహోత్సవానికి ధర్మపురి దేవస్థానం మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి తీరుముల వసంత గంగాధర్ దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆశ్రిత, శ్రీవల్లిల నాట్య ప్రదర్శన భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ యతురాజం నర్సయ్య, ధర్మకర్తలు కటుకం దివాకర్, నేతి శ్రీనివాస్, కోట గంగాధర్, గౌడికె రాములు, చిలువేరి విజయ్, శ్రీమతి చిట్యాల పద్మ, ఆలయ ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడవెల్లి నర్సయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్ జయలక్ష్మి, కౌన్సిలర్లు పుప్పాల ఉమాదేవి ప్రభాకర్, కస్తూరి లక్ష్మీనారాయణ, కలాల రాధా సాయిచంద్, ఎలుగూరి శ్వేతా కిరణ్, భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ వైభోగమే చిట్కుల్‌లో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

నీలం మధు ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు.
స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాలు సమర్పణ.
భారీగా హాజరైన భక్త జనులకు స్వామి వారి ముత్యాలు పంచిన నిర్వాహకులు..
అలరించిన సంగీత కార్యక్రమాలు.
భక్తి గీతాలకు మహిళలతో కలిసి కోలాటం ఆడిన నీలం మధు దంపతులు..
సీతారాముల గుడి కట్టించి, శ్రీరామనవమిని గొప్పగా జరిపించిన నీలం దంపతులను ఘనంగా సన్మానించిన జి టి న్ కాలనీ వాసులు..

**వాస్తవ తెలంగాణ:** మార్చి 27 ఇస్నాపూర్ మున్సిపాలిటీ పటాన్చెరువు ప్రతినిధి పటాన్ చెరు నియోజకవర్గంలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ జి టి ఎన్ కాలనీలో శ్రీరామనము సందర్భంగా శ్రీ సీతారామ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ సహకారంతో కళ్యాణ వేడుకలు అత్యంత వైభవోపేతంగా కోనసాగాయి. నీలం మధు సొంత నిధులతో నిర్మించిన ఈ ఆలయంలో గత ఐదు రోజులుగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు జరిగాయి. జలధివాసం, ధాన్యాధివాసం వంటి క్రతువులతో పాటు లోక కళ్యాణం కోసం నిర్వహించిన హోమాలు, యజ్ఞ యాగాదులతో చిట్కుల్ గ్రామం భక్తిపారవశ్యంలో మునిగిపోయింది. ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టించిన స్వామివారి విగ్రహాలకు మహా కుంభాభిషేకం నిర్వహించి, భక్తుల సందర్శనార్థం ఆలయాన్ని సిద్ధం చేశారు. శ్రీరామనవమి రోజున అభిజిత్ లగ్నంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. నీలం



మధు ముదిరాజ్ దంపతులు తమ స్వగృహం నుంచి పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను ఊరేగింపు గా తీసుకుని వచ్చి స్వామి వార్లకు సమర్పించి కళ్యాణ వేడుకలో పాల్గొన్నారు. సీతారాముల విగ్రహాలను చూడముచ్చటగా అలంకరించి ముత్యాల తలంబ్రాలతో సాగిన ఈ కళ్యాణ ఘట్టం భక్తులకు కనువిందు చేసింది. ఈ మహత్తర కార్యక్రమానికి భక్తజనసంద్రం పెద్ద ఎత్తున హాజరై స్వామివారి కళ్యాణ మహోత్సవంలో భాగస్వాములు అయ్యారు. సీతారాముల కళ్యాణం సందర్భంగా ఏర్పాటుచేసిన సంగీత విభావరిలో గాయని భవాని ఆధ్వర్యంలో గాయకులు ఆలపించిన గీతాలు ఆహుతులను విశేషంగా అలరించాయి. ఆలయ ప్రాంగణమంతా జైశ్రీరామ్ నినాదాలతో మార్మోగి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ప్రముఖ గాయని గాయకులు ఆలపించిన భక్తి పాటలకు మహిళలతో కలిసి నీలం మధు దంపతులు కోలాటం ఆడి ఉత్సాహం పెంచారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ.. గ్రామస్తులందరి సహకారంతో నూతన ఆలయ నిర్మాణం పూర్తి కావడం, సీతారాముల ప్రతిష్టాపన జరగడం తనకెంతో సంతోషాన్ని కలిగిస్తోందని అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను, శాంతిని పెంపొందిస్తాయని తెలిపారు. ఆ సీతారాముల దయతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ ఉత్సవాలకు విచ్చేసిన భక్తులందరికీ అన్న వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..


## గోదావరి పుష్కరాల నాటికి ఆలయ తొలి దశ అభివృద్ధి పనులు పూర్తి - మంత్రి కొండా సురేఖ




ఖమ్మం , మార్చి 27 **వాస్తవ తెలంగాణ:** గోదావరి పుష్కరాల నాటికి ఆలయ తొలి దశ అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ తెలిపారు. శుక్రవారం భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అనంతరం మంత్రి కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ భద్రాచలంలోని శ్రీ సీతారాముల వారి కళ్యాణానికి ప్రాముఖ్యత ఉందని, దేశ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు శ్రీ సీత రామచంద్ర స్వామి కళ్యాణాన్ని వీక్షిస్తారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడవ సంవత్సరం మంత్రిగా తాను ఈ కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం ఆలయాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో డిప్యూటీ సీఎం, స్థానిక మంత్రి వర్యుల సహకారంతో స్థానికంగా అవసరమైన భూ సేకరణ చేసిన తర్వాత, రాబోయే సంవత్సరం గోదావరి పుష్కరాలు జరుగుతున్న నేపథ్యంలో మొదటి విడత క్రింద భద్రాచలం ఆలయానికి 351 కోట్ల రూపాయలతో చేపట్టే అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. గోదావరి పుష్కరాల సమయానికి ప్రస్తుతం చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు దేవాదాయ శాఖ కృషి చేస్తుందని అన్నారు. తర్వాత రెండవ విడత నిధులు విడుదల చేసుకొని కృష్ణ పుష్కరాల నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు. నేడు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించిన భక్తులందరికీ శ్రీ రామచంద్ర స్వామి ఆశీస్సులు ఉండాలని, ప్రజా ప్రభుత్వానికి శ్రీరామచంద్రమూర్తి శక్తిని కల్పించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఆశీర్వదించాలని మంత్రి కోరారు. ఈ ప్రెస్ మీట్ లో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి మార్చ్ 27 (వాస్తవ తెలంగాణ )** కూకట్‌పల్లి రామాలయంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సతి సమేతంగా స్వామివారికి ముత్యాల తలంబ్రాలు మరియు పట్టువస్త్రాలు సమర్పించారు.కార్యక్రమంలో వారి కుమారుడు సందీప్ కుమార్తె శ్రీలత , మనవరాలు ఐరా అల్లుడు కోడలుసహా కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజల్లో పాల్గొని, శ్రీ సీతారాముల ఆశీస్సులు పొందారు. ఈ వేడుకకు భక్తులు భారీగా తరలివచ్చి, స్వామివారి దివ్య కల్యాణాన్ని వీక్షించారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో నిండిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.వేదమంత్రాల నాదం, మంగళవాయిద్యాల మధ్య జరిగిన ఈ కల్యాణ మహోత్సవం భక్తులను ఆకట్టుకుంది. హారతులు, పూజలతో కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగింది.




## అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో వైభవంగా సీతారాముల కళ్యాణం.

### స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి దంపతులు..



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు** )మెదక్ పట్టణంలోని ద్వారకా నగర్‌లో శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీరామనవమి పురస్కరించుకొని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎం. పద్మ దేవేందర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతరం ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ప్రభు రెడ్డి పద్మ దేవేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సంధ్య,నవీన్ కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మాజీ కౌన్సిలర్ సులోచన ప్రభు రెడ్డి,ఆరేళ్ల గాయత్రి ఆర్కే, శ్రీనివాస్ , బిఆర్ఎస్ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి లో శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






**వాస్తవ తెలంగాణ:** 27 మార్చ్, కామారెడ్డి కామారెడ్డి లో శ్రీ సరస్వతి విద్యా మందిర్ అంటేనే విద్య కు ఒక గుడి లాంటిది, మరియు హిందూ సంప్రదాయాల కు నెలవు, కావున ఈ రోజు ఘనంగా శ్రీరామనవమి మరియు శ్రీ సరస్వతీ విద్యాపీఠ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, జిల్లా కేంద్రం స్థానిక శ్రీ సరస్వతీ విద్యా మందిర్ హై స్కూల్ కామారెడ్డి లో శుక్రవారం రోజున జరిగాయి. శ్రీరామనవమి సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, ఆలపించిన గీతాలు, భజన కార్యక్రమం చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు కూడా భక్తి శ్రద్ధ లతో కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ విశిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ పాపయ్య గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరాముల యొక్క గొప్పతనం గురించి వివరించారు. శ్రీరాముడు అందరికీ ఆదర్శమని, సత్యవాక్క పరిపాలకుడని తెలిపారు. శ్రీరాముని యొక్క జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్వత్ సమితి సభ్యులు శ్రీ అశోక్ రావు , ఎస్ఎన్ చారి, కమిటీ సభ్యులు శ్రీ ప్రతాప్ గౌడ్ , శ్రీ గోపాలకృష్ణ , శ్రీ సురేందర్ రెడ్డి , శ్రీ రఘు కుమార్ , శ్రీ సిరిగాదా శంకర్ , శ్రీ రాజేందర్ గౌడ్ , పాఠశాల ప్రధానాచార్యులు శ్రీ నల్ల నాగభూషణం , అకాడమిక్ ప్రిన్సిపల్ శ్రీ నాగేష్,ఆచార్య బృందము, విద్యార్థులు పాల్గొన్నారు

# గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి బడ్జెట్ లో 1000 కోట్లు కేటాయించాలి

## ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షుడు బత్తిని రాజాగౌడ్



**వాస్తవ తెలంగాణ:** జగిత్యాల ప్రతినిధి, మార్చి 27 : గల్ఫ్ లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యేక బడ్జెట్ అవసరమని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షుడు బత్తిని రాజాగౌడ్ దుబాయ్ అన్నారు. 1000 కోట్లతో గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నెలకు 150 కోట్లు, సంవత్సరానికి 18 వందల కోట్ల ఆదాయం గల్ఫ్ కార్మికులు ద్వారా వస్తుందని తెలిపారు. కానీ గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి, రాష్ట్ర బడ్జెట్ లో ఒక వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించడానికి ప్రభుత్వ పెద్దలకు మనసు రావడం లేదా అని రాజాగౌడ్ ప్రశ్నించారు. గల్ఫ్ నుంచి భారీగా విదేశీ మారకం ద్వారా తెలంగాణ ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయం వస్తుందని అన్నారు. ఇది దయ కాదు.. మా హక్కు అని అన్నారు. ప్రస్తుతం గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న 15 లక్షల మంది తెలంగాణ వలస కార్మికులు ఒక్కొక్కరు రూ.20 వేల చొప్పున ప్రతినెలా 03 వేల కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని పంపిస్తున్నారని, ఈ విధంగా ఏడాదికి 36 వేల కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలోకి వచ్చి చేరుతున్నాయన్నారు. ఈ డబ్బు వినియోగంలోకి వచ్చి, కనీసం 05 శాతం స్థానిక పన్నుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నెలకు 150 కోట్లు, సంవత్సరానికి 18 వందల కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతుందని తెలిపారు. గల్ఫ్ కార్మికులు తెలంగాణకు నెలకు 3,000 కోట్లు ఏడాదికి 36,000 కోట్లు విదేశీ మారకం పంపిస్తున్నారని, ఈ డబ్బు వినియోగంతో కనీసం 05 శాతం పన్నుల రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి నెలకు 150 కోట్లు సంవత్సరానికి 1,800 కోట్ల ఆదాయం వస్తోందన్నారు. ఇంత భారీగా ఆదాయం ఇస్తున్న 15 లక్షల మంది గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 1,000 కోట్లు కేటాయించాలంటే ప్రభుత్వ పెద్దలకు ఇంకా మనసు రావడం లేదన్నారు. వెయ్యి కోట్లతో ఎన్ఆర్ఐ పాలసీతో కూడిన గల్ఫ్ వెల్ఫేర్ బోర్డు తక్షణమే ఏర్పాటు చేసి గల్ఫ్ మృతుల కుటుంబాలకు 05 లక్షల ఎక్స్ గ్రేసియా అందించాలని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షుడు బత్తిని రాజాగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.

# రామచంద్రస్వామి చల్లగా చూడు.. మా నియోజకవర్గ ప్రజలను ఆశీర్వదించు!

- మాదారంలో కన్నుల పండువగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ట-
- పూజ కార్యక్రమాలకు హాజరైన సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆలయానికి ?1,01,116 విరాళం అందజేత

**వాస్తవ తెలంగాణ:** మార్చి 27 పోతారం మున్సిపాలిటీ పటాన్చెరువు ప్రతినిధి "రామచంద్రస్వామి చల్లగా చూడు.. నియోజకవర్గ ప్రజలను ఆశీర్వదించు" అంటూ సిజిఆర్ (సి జి ఆర్) ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. జిన్నారం మండలం గడ్డపోతారం పురపాలక సంఘం పరిధిలోని మాదారం గ్రామంలో 42 అడుగుల భారీ హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. శుక్రవారం శ్రీరామనవమి పురస్కరించుకొని ఈ భారీ విగ్రహ ప్రతిష్టాపన వేడుకకు గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపనతో పాటు ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారంగా ?1,01,116 నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత సిద్ధిస్తుందని ఇటువంటి కార్యక్రమాలు గ్రామంలో ఐక్యతను సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. శ్రీరామచంద్ర స్వామి కృపతో నియోజకవర్గ ప్రజలు ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం



**వాస్తవ తెలంగాణ:** మార్చి 27,మందమర్రి టౌన్ మందమర్రి పట్టణ మారుతీ నగర్ హనుమాన్ టెంపుల్ లో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా శుక్రవారం నిర్వహించారు.మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ మారుతీ నగర్ హనుమాన్ దేవాలయంలో అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు బండి సదానంద యాదవ్ ఆధ్వర్యంలో శ్రీరామనవమిని పురస్కరించుకొని సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి దంపతులు హాజరై సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బండి సదానంద యాదవ్ ఆలయ కమిటీ సభ్యులు రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి దంపతులను సన్మానించారు అన్నప్రసాద కార్యక్రమాలను నిర్వహించారు.

# శ్రీరాముని జీవితం అందరికీ ఆచరణీయం రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద




**వాస్తవ తెలంగాణ:**మార్చి 27,మందమర్రి టౌన్ శ్రీరాముడు ఆచరించిన జీవితం మన అందరికీహాహాఆదర్శనీయమని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. శుక్రవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని మందమర్రి మండలం పాలచెట్టు ప్రాంతంలో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర మంత్రి సతీమణి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల తహసిల్దార్ సతీష్, మున్సిపల్ కమిషనర్ రాజలింగులతో కలిసి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలకు సేవలు అందిస్తామని తెలిపారు. శ్రీరాముడు నీతి, నిజాయితీ ఆచరించి ఆదర్శనీయంగా నిలిచారని, ఆధ్యాత్మిక మార్గం ద్వారా మనశాంతి కలుగుతుందని తెలిపారు. హాహాశ్రీరాముని ఆశయాలను అందరం అనుసరించాలని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో ప్రజల సౌకర్యార్థం సి సి రహదారులు, మురుగు కాలువ వ్యవస్థను అభివృద్ధి చేసి ప్రజలకు వేసవిలో త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మందమర్రి మున్సిపల్ పరిధిలో 30 కోట్ల రూపాయల వ్యయంతో పనులు చేపట్టడం జరుగుతుందని, ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక మనిషి జీవన విధానాన్ని శ్రీరాముడు ఆచరించి చూపారని, నీతి, నిజాయితీ కలిగి ఉండాలని తెలిపారు. శ్రీరాముడు ఆచరించిన జీవన విధానం అందరికీ ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. శ్రీరాముడి స్ఫూర్తితో జిల్లా, రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర మంత్రి జిల్లాలోని క్యాతనపల్లి, మందమర్రి మున్సిపాలిటీ, జైపూర్, భీమారం, చెన్నూర్, కోటపల్లి మండలాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేశారు

## సిపిఐ (మం ) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ అలవాలు వీరయ్య డిమాండ్



**వాస్తవ తెలంగాణ:** మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 27 మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కేంద్రం స్థానిక ప్రజా సంఘాల భవ నంలో, మండల విస్తృత స్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశానికి బాణాల రాజన్న అధ్యక్షత ఊహించగా జరిగిన సమా వేశంలో వీరయ్య మాట్లా డుతూ రైతులు అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చి, చీడపీడలు , కోతుల బెడద ప్రకృతి వైపరీత్యాలను సైతం ఎదుర్కొని యూరియా కష్టాలను ఎదుర్కొని మొక్కజొన్న పంటలు పండిస్తే, కనీసం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరరూపాయలు 2400, మరియు బోనసు 330, కలిపి 2730 రూపాయలకు కొనుగోలు చేయాలని, కానీ మధ్య దళారులు,1500 నుండి 1800 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని, దళారుల ఆట కట్టి ప్రభుత్వ సంస్థ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు, మహబూబాబాద్ జిల్లాలోని దాదాపు మొక్కజొన్న పంట రైతులు 104752 సాగు చేశారని, అందులో మరిపెడం మండలంలో దాదాపు ఒక 5000 ఎకరాలు సాగు చేశారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి పెద్దపీట చేస్తున్నారని గొప్పలు చెబుతున్నారు, రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి, గత బడ్జెట్ కంటే 1565 కోట్ల రూపాయల తగ్గించాలని గుర్తు చేశారు, కేంద్ర ప్రభుత్వం ఎరువుల సబ్సిడీ గత సంవత్సరం కంటే,15655 కోట్ల రూపాయలు తగ్గించింది, వ్యవసాయానికి ఉపయోగించే పరికరాల ధరలు ధరలు, విత్తనాలు, క్రిమిసంహారక మందుల ధరలు నిరంతరం పెరుగుతూ ఉన్నాయి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ధరల నిర్ణయాయక కమిషన్ ఏర్పాటు చేసి, అన్ని పంటలకు మద్దతు ధర నిర్ణయించి, అమలు జరపాలి, దేశంలో కేరళ ప్రభుత్వం ప్రతి పంటకి కనీస మద్దతుగా నిర్ణయించి అమలు చేస్తున్నది, కేంద్ర ప్రభుత్వం, పంటకి మద్దతు ధర తెచ్చే విధంగా, రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్, మండల ఆర్గనైజర్ బాణాల రాజన్న, బోడపట్ల రాజశేఖర్, అందాల రమేష్, షరీఫ్, తాడూరి వీరేంకులు, భయ్యా సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం సందర్భంగామహా అన్నదాన కార్యక్రమం





**వాస్తవ తెలంగాణ:** మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 27 మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని వీరారం గ్రామపంచాయతీ పరిధిలో శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా శ్రీ ఆంజనేయ సీతారాముల ఆలయ ప్రాంగణంలో సీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండువగా సాగింది. ఆలయ శాశ్వత చైర్మన్ కట్కూరి నరేందర్ రెడ్డి, వీరారంగ్రామ సర్పంచ్, ఆధ్వరంలో వేద పండితుల మంత్రోచ్ఛారణాల మధ్య రాముల వారి కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు.వీరారం గ్రామం,చుట్టుపక్కల తండాల నుండి అనేకమంది భక్తులు పాల్గొని సీతారాముల కళ్యాణాన్ని వీక్షించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుండే రాములు,తక్కెళ్ళపల్లి శేషాగిరిరావు, కిషోర్ రావు,దుస్స నర్సయ్య, మామిడాల మునేష్, ఉప సర్పంచ్ రవి, చింతల లింగయ్య, గుండె నాగభూషణం, గ్రామ పెద్దలు, యువకులు,భక్తులు పాల్గొన్నారు.

# ఏకిన్ పూర్ లో కనుల పండువగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

## పట్టువస్త్రాలు సమర్పించిన కౌన్సిలర్ మేడిపల్లి శిరీష శేఖర్ రెడ్డి



**వాస్తవ తెలంగాణ:** జగిత్యాల ప్రతినిధి, మార్చి 27 : కోరుట్ల పట్టణ పరిధిలోని 06,వ వార్డు ఎకిన్ పూర్ గ్రామంలో శుక్రవారం శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామంలోని పంచముఖ ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ముందుగా స్థానిక వార్డు కౌన్సిలర్ మేడిపల్లి శిరీష శేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులతో తన స్వగృహం నుండి స్వామివారికి మెట్టెలు, పుస్తెలు, పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను తలపై ధరించి భక్తిశ్రద్ధలతో శోభాయాత్రగా ఆలయానికి తీసుకువచ్చారు. మంగళ వాయిద్యాలు, కోలాటాల నడుమ సాగిన ఈ ఊరేగింపు భక్తులను కట్టుకుంది. అనంతరం ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా వాటిని స్వామివారికి సమర్పించారు. పంచముఖ ఆలయ ప్రాంగణంలో వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ సీతారాముల కళ్యాణం కనుల పండువగా సాగింది. లోక కళ్యాణం కోసం జరిగిన ఈ వేడుకలో జీలకర్ర బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ఘట్టాలను భక్తులు తన్మయత్వంతో వీక్షించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ వేడుకను తిలకించడానికి మహిళలు, గ్రామ ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. జై శ్రీరామ్ నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమోగిపోయింది. ఈ కార్యక్రమంలో వీడీసీ సభ్యులు, అంజన్న మాలధారణ స్వాములు, గ్రామ పెద్దలు, యువకులు, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## గాలి వారి గూడెంలో వైభవంగా శ్రీసీతారామ చంద్రుల కల్యాణోత్సవం గ్రామ సర్పంచ్ నారెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో



**వాస్తవ తెలంగాణ:** మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 27 మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గాలి వారి గూడెం గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గాలి వారి గూడెం సర్పంచ్ నా రెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగాశ్రీసీతారాముల కళ్యాణాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోశ్చరణలతో స్వామి వారి కల్యాణం జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీరామనవమి ఉత్సవాలలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్



**వాస్తవ తెలంగాణ:** మార్చి 27 పటాన్ చెరువు శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని పటాన్‌చెరు జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని రామమందిర్ శాంతినగర్ సింఫనీ ప్రణీత్ నైట్స్బ్రిడ్స్, నందన్ రతన్ ప్రైడ్, అలీన్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ బండ్లగూడ శ్రీరామ్‌నగర్ కాలనీ, కృషి డిఫెన్స్ ఎపిఆర్ మంజీర ప్రాంతాలలో ఘనంగా నిర్వహించిన శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవాలలో బీఆర్ఎస్ నాయకులు ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ వివిధ ప్రాంతాలలో నిర్వహించిన శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ శ్రీరామనవమి పర్వదినం భారతీయ సంస్కృతి సనాతన సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన రోజు అని తెలిపారు. శ్రీరాముడు ఆచరించిన సత్యం, ధర్మం, న్యాయం ప్రతి ఒక్కరి జీవితానికి ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో శాంతి సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం పెంపొందేలా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ పవిత్ర పర్వదినం ప్రతి ఇంటికి సుఖశాంతులు, ఆయురారోగ్యాలు ఐశ్వర్యం తీసుకురావాలని, ప్రజలందరూ ఆనందంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. అలాగే మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో స్థానిక నాయకులు కాలనీ ప్రతినిధులు యువజన నాయకులు, మహిళా సభ్యులు, భక్తులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజిరెడ్డి జన్మదినం సందర్భంగా 19 కిలోమీటర్ల మహా పాదయాత్ర చేసిన చార్ల ఆంజనేయులు ముదిరాజ్



**వాస్తవ తెలంగాణ:** మార్చి 27 పటాన్ చెరువు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి అభినవ దానకర్ణుడు ఆవుల రాజిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఘనంగా పాదయాత్ర నిర్వహించబడింది. ఈ సందర్భంగా చార్ల ఆంజనేయులు మాట్లాడుతూ హత్నూరలోని సంజీవని హనుమాన్ దేవాలయం నుండి నర్సాపూర్ చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి దేవాలయం వరకు సుమారు 19 కిలోమీటర్ల పాదయాత్ర భక్తి శ్రద్ధలతో చేపట్టబడింది. పాదయాత్ర అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజానాయకుడు రాజిరెడ్డి ఆయురారోగ్యాలతో చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని ప్రార్థించాము. రాబోయే ఎన్నికల్లో నర్సాపూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించి, అసెంబ్లీలో నర్సాపూర్ ప్రజల గళంగా నిలవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించాము అని అన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు జెసిబి నీ పట్టుకున్న పోలీసులు



**వాస్తవ తెలంగాణ:** వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి మార్చి 27 వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలో నీ సుల్తాన్పూర్ గ్రామ శివారులో ఓ చెరువులో ఇసుక అక్రమంగా జెసిబి సహాయంతో ఇసుకను ట్రాక్టర్లలో నింపుతూ తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు ఒక జెసిబి ని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసులు నమోదు చేసినట్లు దౌల్తాబాద్ ఎస్సై వేణు కుమార్ తెలిపినారు. మండలంలో అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన ఎస్సై వేణు కుమార్.

## సెల్ ఫోన్ దొంగల ముఠా గుట్టురట్టు.. 25 ఖరీదైన ఫోన్లు స్వాధీనం. సీ సీ ఎస్ ఇన్స్పెక్టర్, బల్వంత్ రాయ్



**వాస్తవ తెలంగాణ:** వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి మార్చి 27 వికారాబాద్ జిల్లాలో రద్దీగా ఉండే కూరగాయల మార్కెట్ ప్రాంతాలలో ఖరీదైన సెల్ ఫోన్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను జిల్లా సిసిఎస్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. జిల్లాలో సెల్ ఫోన్ దొంగతనాలను నివారించడానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఆదేశాల మేరకు జిల్లా సీసీఎస్ (సీ సి ఎస్) ఇన్స్పెక్టర్ బల్వంత్ రాయ్, వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ రఘు కుమార్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లాలోని వికారాబాద్ మరియు బొంరాస్‌పేట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన సెల్ ఫోన్ దొంగతన కేసులపై దర్యాప్తు ప్రారంభించిన సీసీఎస్ బృందం, సీసీటీవీ ఫుటేజ్ మరియు టెక్నికల్ ఆధారాలను విశ్లేషించి నిందితుల కదలికలను గుర్తించింది. ఈ క్రమంలో సెల్ ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను గుర్తించి, కే. రవి అలియాస్ గౌరి (డోన్ మండలం, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్)ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు తనతో పాటు మరో ఐదుగురు పెద్దవారు మరియు ముగ్గురు మైనర్ బాలుర సహాయంతో వికారాబాద్ పోలీస్ స్టేషన్, బొంరాస్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలలో మరియు జిల్లాలోని రద్దీ ప్రాంతాలలో దొంగతనాలు చేస్తున్నట్లు ఒప్పుకున్నాడు. ఈ ముఠా సభ్యులు ఆటోలు మరియు బైక్‌లపై తిరుగుతూ, రద్దీ మార్కెట్‌లలో ఖరీదైన సెల్ ఫోన్‌లను లక్ష్యంగా చేసుకుని, ప్రజలు కూరగాయలు కొనుగోలు చేస్తూ అప్రమత్తంగా లేని సమయంలో మైనర్ బాలురతో దొంగతనాలు చేయించేవారు. అనంతరం సెల్ ఫోన్‌లను వెంటనే ముఠా సభ్యుల మధ్య మార్చుకుంటూ ఆధారాలు లేకుండా చేయడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది.

సిసిఎస్ పోలీసులు, వికారాబాద్ పోలీసులు నిందితులు అద్దెకు తీసుకున్న నివాస ప్రాంతంలో సోదాలు నిర్వహించి, మొత్తం 25 సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు.ఇట్టి కేసులో నిందితులుగా కే. రవి అలియాస్ గౌరి, బి. మహేష్, ఆకుల కార్తీక్, వడ్డె మురళి, వడ్డె వెంకటేష్ మరియు సంపంగి తిరుపతి లను గుర్తించారు. ఈ సందర్భంగా జిల్లా సీ సి ఎస్ ఇన్స్పెక్టర్ బల్వంత్ రాయ్ మాట్లాడుతూ "రద్దీ ప్రదేశాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఖరీదైన మొబైల్ ఫోన్‌లను జాగ్రత్తగా ఉంచుకోవాలి. ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. సెల్ ఫోన్ దొంగతనాలు చిన్న నేరాలు కావని, వీటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నాము. ఈ ముఠా పట్టుబడటంలో కీలకంగా వ్యవహరించిన సీ సి ఎస్ టీం మరియు వికారాబాద్ పీ ఎస్ టీం సిబ్బందిని అభినందిస్తున్నాము. ఇట్టి నేరస్థులు అందరూ పాత నేరస్థులే,ఇట్టి వారిపైన వివిధ పోలీస్ స్టేషన్ లలో పలు కేసులు నమోదు అయి ఉన్నాయి అని తెలిపినారు.


**అరెస్టయిన నిందితుల వివరాలు:**

1. కె. రవి (అలియాస్ గౌరి): కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
2. బి. మహేష్: మహబూబ్ నగర్ జిల్లా.
3. ఆకుల కార్తీక్: శేరిలింగంపల్లి, హైదరాబాద్.
4. వడ్డే మురళి: జడ్చర్ల, మహబూబ్ నగర్ జిల్లా.
5. వడ్డే వెంకటేష్: బాలానగర్, మహబూబ్ నగర్ జిల్లా.
6. సంపంగి తిరుపతి: పాపిరెడ్డి కాలనీ, హైదరాబాద్.

స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్ ల వివరాలు. వికారాబాద్, బొంరాస్ పేట్ పోలీస్ స్టేషన్ లలో చోరీ అయిన సెల్ సెల్ ఫోన్ లతో పాటు సుమారు 3,75,000 రూపాయల విలువ కల్గిన మొత్తం 25 సెల్ ఫోన్ లు. ఇట్టి కార్యక్రమం లో వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ రఘు కుమార్ ఎస్.ఐ రమేష్, పీ సీ లు రాజు, రామ కృష్ణ, రవీందర్, రమేష్, ముని రాజ్ లు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సంతోషిమాత దేవాలయంలో ఘనంగా సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం




**వాస్తవ తెలంగాణ:** సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 27. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయం లో శుక్రవారం శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణాన్ని దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో కల్యాణ తంతును శాస్త్రక్తంగా నిర్వహించారు. శుక్రవారం కావడంతో శ్రీ సంతోషిమాతకు తెల్లవారుజామున ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్రానికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని కళ్యాణం ఆసాంతం తిలకించారు. ఉద్యాపన ఒడిబియ కార్యక్రమం నిర్వహించారు. పూజల అనంతరం వడపప్పు బెల్లం పానకం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్ ప్రధాన కార్యదర్శి పబ్బా ప్రకాశరావు కోశాధికారి కొత్త మల్లికార్జున్ ఉపాధ్యక్షులు బెలిదే అశోక్ తాళ్లపల్లి రామయ్య, దేవరశెట్టి సోమయ్య, మహంకాళి ఉపేందర్ ,నూక రవిశంకర్, శివప్రసాద్, నాగమణి, పద్మ, సూర్య కళ, పల్లవి,కవిత, లీల, నీరజ , భవాని ,శివ పార్వతీ,దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## బాధితుని కుటుంబ సభ్యులకు 4 లక్షల ఎల్ఓసి అందజేత



**వాస్తవ తెలంగాణ:** బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 27 : నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం పాలెం గ్రామానికి చెందిన యెలుమల శంకర్ కు గతంలో హార్ట్ ఎటాక్ రావడంతో , ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఒక స్టంట్ వేయడం జరిగింది. వారం రోజుల క్రిందట తిరిగి మళ్లీ హార్ట్ ఎటాక్ రావడంతో . నిమ్స్ హాస్పిటల్లో చేరింపించడం జరిగింది. అక్కడ ఆయనకు గుండెలో ఇంకొక్క బ్లాక్ ఏర్పడినది స్టంట్ వేయాలని అందుకు గాను దాదాపుగా 4లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది అని చెప్పారు. యెలుమల శంకర్ ది పేద కుటుంబం కావున అంత ఖర్చు బరించే స్తోమత లేనందున, వారి కుటుంబ సభ్యులు అనునిత్యం పేద ప్రజలకు అందుబాటులో ఉండే మన కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ను పాలెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్ అధ్వర్యంలో సంప్రదించడం జరిగినది. వెంటనే స్పందించి 4లక్షల ఎల్ ఓసి మంజూరు చేయించడం జరిగినది. అ ఎల్‌ఓసి ని శుక్రవారం రోజు బాధిత కుటుంబ సభ్యులకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు . ఈ సందర్భంగా బాదిత కుటుంబ సభ్యులు అనునిత్యం పేద ప్రజలను ఆదుకొనే సునీల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మోహన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

